TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 151 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.25.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కేసీఆర్‌కు మళ్లీ అధికారం కల్లే!

మహబూబ్‌నగర్ : అమృత్ తెలంగాణ: " నేను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్ అధికారంలోకి రావడం కల్లే.. ఈయన కుటుంబం కూడా రాదు. కేసీఆర్, బీఆర్ఎస్ చరిత్ర గతంగా మిగిలిపోతుంది. కొడంగల్ సాక్షిగా ఇదే నా శపథం. నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క.. నేను బయటకు వచ్చి తోలు తీస్తాను అంటున్న మాజీ సీఎం కేసీఆర్.. మటన్‌కొట్టు మాస్టర్‌కు చెప్తా.. అక్కడికి వెళ్లి తోలు తీసుకో.. పాస్‌పోర్ట్ వ్యవహారంలో బ్రోకర్‌గా పనిచేసి లక్షలాది మంది కుటుంబాలను రోడ్డున పడేసిన మీరా నాకు చెప్పేది.. తోలు తీసుడు కాదు.. మీ తోలు సంగతి చూసుకోండి.. మా సర్పంచులు చీరి చింతకు కట్టి చింతమడకకు పంపిస్తారు జాగ్రత్త.. మీ గాండ్రింపులకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరు.. రెండు సంవత్సరాల తర్వాత ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నా. సోయిలేని మాటలు, స్థాయి లేని విమర్శలు చేసుకుంటూ ప్రజలకు పనికొచ్చే మాటలు ఒక్కటైనా మాట్లాడలేదు.




40 ఏండ్ల రాజకీయం.. పదేండ్ల ముఖ్యమంత్రి అనుభవం కలిగిన కేసీఆర్ రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై శాపనార్థాలు పెట్టడం ఆయన అనాలోచిత విధానాలకు నిదర్శనం " అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో బుధవారం నూతన సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యమే దేశ సౌభాగ్యం అన్న మహాత్మాగాంధీ మాటలు ఇప్పటికీ ఆచరణీయమని అన్నారు. సర్పంచులు ప్రజలకు ఇచ్చిన హామీలను చెప్పాలని తన వద్దకు వచ్చారని, వారి హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి నిధుల నుంచి స్పెషల్ గ్రాంట్ ద్వారా అత్యధిక నిధులు పంచాయతీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో గుడి, బడి, విద్య, వైద్యం, ఉపాధి, ఆవాసం తదితర వాటికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.

కొడంగల్ యువత కోసం ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా గుర్తించి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయి.. ఎన్నికల వరకు రాజకీయాలు చేసి ఎన్నికలు పూర్తికాగానే రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకుందామని కొడంగల్ వేదికగా 12,706 గ్రామ పంచాయతీలకు ఆయన సూచించారు. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రజాసేవ చేయాలని చెప్పారు. ఎస్డీఎఫ్ నిధులను గ్రామాలకు మళ్లించి అభివృద్ధికి సహకరిస్తానని సీఎం రేవంత్ అన్నారు. కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల్లో సమస్యలను గుర్తించి ఎన్ని నిధులు అవసరమో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రత్యేక గ్రాంట్ కింద చిన్న గ్రామాలకు రూ.ఐదు లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.పది లక్షల చొప్పున కేటాయిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులకు ఇవి అదనం అని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలకు ఇస్తున్న ఇందిరమ్మ చీరలను సారేగా గుర్తించాలని కోరారు.

నేను వ్యక్తిగత కక్షలకు పాల్పడను..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలతోపాటు పాలమూరు-రంగారెడ్డిని ఎందుకు పూర్తి చేయలేదని కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 2009లో వచ్చిన వరదల కారణంగా ముంపునకు గురైన వారిని కాపాడేందుకు తన సొంతిల్లు అమ్ముకునైనా ఇల్లు నిర్మించి ఇస్తానన్న హామీ ఏమైందన్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్టు పదేండ్లలో వాళ్లు చేసిన అప్పులు గుదిబండగా మారాయన్నారు. "నా కోపాన్ని దృష్టిలో పెట్టుకుని పగ సాధించాలనుకుంటే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని ఊరుకున్నా. ఫామ్‌హౌస్‌లో బందీగా మారిన ఆయన, ఆయన కుటుంబం వాళ్ల పాపాన వాళ్లు పోతారని ఊరుకున్నా. తొడుక్కోవడానికి చెప్పులు, వేసుకోవడానికి బట్టలు లేని వాళ్లకు వేల కోట్ల ఆస్తులు వచ్చాయి తప్ప పాలమూరుకు నీళ్లు రాలేదు' అని ముఖ్యమంత్రి అన్నారు. నాపై 181 కేసులు అక్రమంగా బనాయించి జైలుకు పంపారని అన్నారు.

"నేను తలుచుకుంటే కేసీఆర్ కుటుంబం మొత్తాన్ని జైలుకు పంపే వాడిని.. కానీ, వ్యక్తిగత కక్షలకు పాల్పడను" అని అన్నారు. ఫ్యూచర్ సిటీపై వ్యంగ్యంగా మాట్లాడారని, కానీ తెలంగాణ రెండేండ్ల అభివృద్ధిపై చర్చిస్తే రాళ్లు కట్టుకొని మల్లన్న సాగర్‌లో దూకి చస్తావని హెచ్చరించారు. పడావు పట్టిన ప్రాజెక్టుల పనులు ఒక్కొక్కటిగా మొదలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ.20లక్షల చొప్పున జమ చేశామని గుర్తు చేశారు. 'ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి సన్న బియ్యం అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 9 నెలల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చూసే బాధ్యత తనదేనన్నారు. వచ్చే అకడమిక్ నుంచి విద్యార్థులకు చదువుతోపాటు అల్పాహారం, భోజనం అందిస్తామన్నారు.

తన భర్త ఫోన్ ట్యాపింగ్ చేశారని వాళ్లింటి ఆడబిడ్డే చెబుతున్నారు..

2029 ఎన్నికల్లో రెండోసారి విజయం సాధించి కాంగ్రెస్ తన సత్తా చాటుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. "రేవంత్‌రెడ్డి రాజకీయాలు చేసినంత కాలం కేసీఆర్ అధికారంలోకి రావడం కల్ల.. కల్లు కాంపౌండ్‌లో మాట్లాడే కేటీఆర్ వన్ బై థర్డ్ మెజార్టీ కాంగ్రెస్‌కు వచ్చిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని అన్నారు. "రెండేండ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి సభలు పెడతారట.. పది మందిని వెనకేసుకుని పొంకనాలు కొట్టుడు కాదు.. అసెంబ్లీలో చర్చిద్దాం రండి.

## 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం: కల్వకుంట్ల కవిత




భువనగిరి : అమృత్ తెలంగాణ: తాను ఎవరూ వదిలిన బాణం కాదని, ప్రజలు వదిలిన బాణం అని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనను ఆపరేట్ చేసే అంత సీన్ ఎవరికీ లేదన్నారు. 2029 ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వివేరా హోటల్లో జాగృతి 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను మళ్ళీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా పార్టీలోకి రావాలని పిలిచినా వెళ్ళేది లేదన్నారు. కారణం చెప్పకుండా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఆమె మరోసారి తన ఆవేదన వెలబుచ్చారు. తాను చేసిన తప్పు ఏమిటో చెప్పకుండా తనను సస్పెండ్ చేసి బయటకు గెంటేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటివరకు 16 జిల్లాలను పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ, వాటిపై పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తున్నానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని ఆమె విమర్శించారు. పెద్దల భూములు కాపాడేందుకు ట్రిపుల్ ఆర్ కోసం పేదల భూములను బలవంతంగా లాక్కున్నారని కవిత మండిపడ్డారు. రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు నిర్వాసిత రైతుల సమస్యలపై రైతుల పక్షాన తాను పోరాటం చేస్తానని అన్నారు. రాయిగిరి, బిఎన్ తిమ్మాపురం, బస్వాపూర్ వంటి ప్రాంతాల రైతులతో కలిసి మాట్లాడానని బస్వాపురం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో చిన్న రిజర్వాయర్‌ను పెద్దదిగా మార్చి రైతుల భూములు లాగేసుకున్నారని ఆరోపించారు. భూములు ఇండ్లు కోల్పోయిన బాధలో రైతులు ఉంటే వారికి రావాల్సిన పరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ట్రిపుల్ ఆర్ విషయంపై కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తా..

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌లను కొన్నిచోట్ల మూడుసార్లు మారిన అంగీకరించబోమని ఆమె కరాఖండిగా చెప్పారు. ఈ విషయమై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై ఇద్దరు మంత్రుల పనితీరును కవిత ప్రశ్నించారు.

ఇంకా అనేక సమస్యలపైన స్పందించిన కవిత పేద విద్యార్థులకు వెంటనే బోధనా రుసుములు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులకు బీమా కల్పించాలి



రామారెడ్డి :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ సభ్యులందరికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులకు భీమా సౌకర్యం కల్పిస్తే, ఆపద సమయంలో ఆర్థికంగా కుటుంబాలను ఆదుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి సభ్యునికి రూ 5 లక్షల జీవిత బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని వినతిపత్రం అందజేశామని, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో

నా రెడ్డి మోహన్ రెడ్డి తో పాటు రగోతం రెడ్డి, అన్నారం ఉప సర్పంచ్ దయానంద్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, గంగారెడ్డి, లక్ష్మణ్, ఎల్లం, స్వామి, రెడ్డి నాయక్, సత్యం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జనవరిలో రైతు యాంత్రీకరణ పథకం పునఃప్రారంభం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జనవరిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా రైతు యాంత్రీకరణ పథకాన్ని పున్నప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఆ పథకంలో భాగంగా 1,31,000 మంది రైతులకు సబ్సిడీపై వివిధ పనిముట్లు, యంత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఆపేసిన కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ ప్రభుత్వం క్రమంగా పునరుద్ధరిస్తున్నదని తెలిపారు. జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా పప్పుదినుసుల విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని గుర్తుచేశారు. రైతు యాంత్రీకరణ పథకం కింద ఇప్పటికే రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. రైతులకు అందుతున్న సబ్సిడీలు, యాంత్రీకరణ పథకం దరఖాస్తులు, యూరియా యాప్ అమలు తదితర అంశాలపై క్షేత్రస్థాయి ఫీడ్‌బ్యాక్‌ను అధికారులు సేకరించాలని సూచించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.



కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వథా చేయొద్దనే ఆలోచనలో సీఎం ఉన్నారనీ, అందుకోసం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ ఎప్పటికప్పుడు విడుదల చేసేలా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మేరకు ఇప్పటికే కేంద్ర పథకాల కోసం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేసి రూ. 400 కోట్లను వినియోగించామని తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాలని అధి కారులను ఆదేశించారు. యూరియా యాప్‌పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తు న్నాయని విమర్శించారు. ఇప్పటికే ఐదు జిల్లాల్లో యూరియా యాప్ సమర్థవంతంగా అమలవు తోందని, రైతులు కూడా దీనిపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు తమకు కావాల్సినంత యూరియాను కొనుగోలు చేయొచ్చనీ, అనవసర భయాందోళనకు గురి కావద్దని సూచించారు. రబీ సీజన్ రైతుభరోసా కోసం శాటిలైట్ ఇమేజ్ మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేసి, రైతుభరోసా నిధులు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యతను రైతులకు వివరించాలనీ, మట్టిసారాన్ని పెంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

ఖమ్మం :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రజల ప్రగతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వా ధికారులు, ఉద్యోగులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టామని, అలాఅని చెప్పి అధికారులు, ఉద్యోగుల నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహిం చబోమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి లబ్దిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అధికారులు, ఉద్యోగులు విధులకు హాజరు విషయంలో సీరియస్‌గా ఉండాలని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలో ఉన్నత స్థానంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు అసెంబ్లీ సమయంలో ముందుగా వెళ్లి ఫేస్ రికగ్నైజేషన్, థంబ్ ఇంప్రెషన్ ఇస్తున్నామని అన్నారు. ప్రజలు చెల్లించిన పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని జీతాలుగా పంచుతున్నామని, కాబట్టి ప్రజలకు అందరం జవాబుదారీగా ఉండాలని సూచించారు. గిరిజనులకు సమగ్ర వ్యవసాయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరి జలవికాసం పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. అటవీ భూ హక్కుల చట్టం కింద భూములు పొందిన రైతులకు ఉచితంగా సోలార్ విద్యుత్తు, పంపుసెట్లు, డ్రిప్పు, ప్లాంటేషన్ సౌకర్యాలు కల్పిస్తామని, అధికారులు ప్రతిపాదనలను వేగంగా పంపాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని, గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున వినియోగంలోకి తెచ్చుకోవాలని కోరారు.మన బిడ్డలే రాష్ట్ర భవిష్యత్తు అని, వారు ప్రపంచంతో పోటీ పడాలన్న ఆలోచనతో మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదిగేందుకు 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని భట్టి విక్రమార్క అన్నారు. విలువైన మానవ సంపదను సృష్టించేందుకు విద్యారంగంపై ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతుందని చెప్పారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని, అలాగే విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మొదలు అధికారులు అందరూ విద్యాసంస్థలను పర్యవేక్షించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.




ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఏదైనా సంఘటన జరిగితే అందుకు ఇన్‌చార్జి అధికారిని బాధ్యునిగా చేస్తామని స్పష్టం చేశారు. గోదాముల్లో వస్తువులను కుక్కినట్టుగా ప్రయివేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారని, ఇకనుంచి ప్రయివేటు విద్యాసంస్థలకు ఉండాల్సిన అర్హతలు, సౌకర్యాలపై ఒక చెక్ లిస్ట్ పెట్టుకొని అవన్నీ ఉంటేనే అనుమతులు ఇవ్వాలని సూచించారు. సంక్షేమ రంగంపై ప్రభుత్వం స్పష్టంగా ఉందని, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు బిల్లులు సిద్ధం చేసుకుని రాకపోతే సంబంధిత కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని ఇప్పటికే చెప్పినట్టు చెప్పారు. విద్యాసంస్థల అద్దెలు, మెస్, కాస్మోటిక్స్ బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని అన్నారు.

# మీ డబ్బు - మీ హక్కుపై కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వివిధ కారణాల వల్ల పది సంవత్సరాలుగా లావాదేవీలు జరగని ఖాతాల్లోని సొమ్మును ఖాతాదారులు లేదా వారి వారసులకు అందించే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు బుధవారం ఆదిలాబాద్ కలెక్టర్ సమావేశ మందిరంలో "మీ డబ్బు – మీ హక్కు" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్బీఐ సూచనల మేరకు లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ పై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో సుమారు రూ.29 కోట్ల విలువైన డిపాజిట్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కొందరు ఖాతాదారులు/వారసులు క్లెయిమ్ చేయగా, బ్యాంకుల వారీగా నగదును ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి చేతుల మీదుగా అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఖాతాలు తెరిచి పది సంవత్సరాల పాటు ఎలాంటి లావాదేవీలు లేని ఖాతాలను బ్యాంక్ అధికారులు గుర్తించారన్నారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరేలా ఆర్బీఐ 'ఉద్గామ్' (UDGAM) యాప్ ద్వారా సులభమైన విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సరైన అవగాహన లేక నామినీలు తెలియక ఖాతాల్లో డబ్బు అలాగే ఉండిపోయిందని చెప్పారు. ఉద్గామ్ యాప్ ద్వారా వివరాలు తెలుసుకుని, సంబంధిత బ్యాంకులను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే నగదును పొందవచ్చని సూచించారు. ఈ విషయంపై బ్యాంక్ సిబ్బంది, అధికారులు, మహిళా సంఘాలు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.

అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లాడుతూ, ఫైనాన్షియల్ రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పది సంవత్సరాలుగా లావాదేవీలు లేని ఖాతాలను గుర్తించి, అందులోని డబ్బును ఖాతాదారుల వారసులకు అందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు డీఆర్‌డీఓ, ఎన్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. గత నెల రోజులుగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలు ఉద్గామ్ యాప్ ద్వారా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పాల్ కుమార్ దాస్, ఆర్బీఐ రాష్ట్ర అధికారి దామోదర్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ, జడ్పీ సీఈఓ రవీందర్ రాథోడ్, డీఎంహెచ్ నరేందర్ రాథోడ్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి పూర్వ విద్యార్థికి అరకోటి వేతనం..

**చందన,ను ఘనంగా సన్మానించిన వాసవి పాఠశాల యాజమాన్యం**

**భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల కరస్పాండెంట్ పోతా రెడ్డి ఆకాంక్షించారు**




వాసవి పూర్వ విద్యార్థి చందనను ఘనంగా సన్మానిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ పోత రెడ్డి, సెక్రటరీ జగదీశ్ రెడ్డి, ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా డిసెంబర్ 24 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో గల వాసవి హై స్కూల్,కు చెందిన పూర్వ విద్యార్థిని చందన, అద్భుతమైన విజయాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. వాసవి హై స్కూల్‌లో హైస్కూల్ విద్యను అభ్యసించిన చందన, ఐఐటీ అస్సాం (గువాహటి)లో బీటెక్ పూర్తి చేస్తూ క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా బెంగళూరు లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అడోబ్ కంపెనీలో రూ.53 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాన్ని పొందింది. ఈ ఘనతతో ఆమె అరకోటి వేతనానికి చేరువైన ప్రతిభావంతురాలిగా నిలిచింది. చందన ఈ స్థాయికి చేరుకోవడంలో ఆమె తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన చదువు, అలాగే ఉపాధ్యాయుల మార్గదర్శకం ముఖ్యమైన పాత్ర పోషించాయి. చిన్ననాటి నుంచే విద్యలో ఆసక్తి, లక్ష్యసాధనపై పట్టుదల కలిగి ఉండటం ఆమె విజయానికి బలమైన పునాది అయింది. వాసవి హై స్కూల్‌లో అందించిన నాణ్యమైన విద్య, విలువలతో కూడిన బోధన ఆమె వ్యక్తిత్వ వికాసానికి దోహదపడిందని చెప్పవచ్చు. పాఠశాల కరస్పాండెంట్ పోతారెడ్డి, సెక్రటరీ జగదీశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ రాజ్ కుమార్, శ్రీనివాస్ శెట్టి, ఉపాధ్యాయులు సతీష్ తదితరులు చందనను హృదయపూర్వకంగా అభినందించారు. చందన విజయం ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఆమె భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపింది.

# భైంసా మునిసిపల్ కార్మికులు సీఐటీయూ సంఘంలో చేరిక చేరిక



సిఐటియు సంఘంలో చేరిన మున్సిపల్ కార్మికులు




మున్సిపల్ కార్మికులకు కండువా వేసి సిఐటియులో కి వెల్కమ్ చెప్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా భైంసా డిసెంబర్ 24 అమృత్ తెలంగాణ భైంసా మున్సిపల్ కార్మికులు 6 రోజుల నుంచి ధర్నా చేస్తున్న సందర్భంగా బొమ్మెన.సురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిలి ఆధ్వర్యంలో భైంసా మున్సిపల్ కార్మికులకు సిఐటియు కండువా కప్పి సంఘం లో ఆహ్వానించడం జరిగిందిలి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ లి తెలంగాణ రాష్ట్ర 2023లో జీవో నెంబర్ 60 ప్రకారము. 16,600 వేతనం రాష్ట్రవ్యాప్తంగా 30% పిఆర్సి ఇంప్లిమెంట్ చేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు భైంసా మున్సిపాలిటీలో 10540 అమలు చేస్తున్నారు. ఒక నెలకు 6000 రూపాయల నుంచి సంవత్సరానికి 72 వేల రూపాయలు కార్మికుడు నష్టపోతున్నాడు. 150 మంది కార్మికులకు 3 కోట్ల 24 లక్షల 3 సంవత్సరాల్లో నష్టపోయారు. కార్మికులకు గత మూడు సంవత్సరాలు నుంచి కార్మికుల పొట్టగొట్టే పని మున్సిపాలిటీ అధికారులు జిల్లా కలెక్టర్,చేయడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరం నుంచి 30/ పెంచడం జరిగింది . కానీ భైంసా మున్సిపాలిటీలో దీన్ని అమలు చేయకపోవడమా,లేదా పక్కదారి పట్టియడమనేది ప్రశ్నార్థకంగా మారింది. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు డిమాండ్. చేస్తుంది

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, మునిసిపల్ అధికార యంత్రాంగం కార్మికులతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించాలని

లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్మికులను సిఐటియు లోకి ఆహ్వానించడం జరిగింది ఇందుకు కార్మికులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, అమృత్,నాగేష్, విజయ్ బాబుకతం, వికాస్,శివ,రాధా గాజుబాయ్, సావిత్రి,సావిత్రిబాయి, మమ్మద్. మైమూత్ ఇమ్రాన్ ప్రమోద్, సునీల్‌లి, తదితరులు పాల్గొన్నారు

# మాలలు అన్ని రంగాల్లో రాణించాలి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్



మాల సంఘం ఆధ్వర్యంలో మాల ప్రజాప్రతినిధులు సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానంమాల సంక్షేమ సంఘ భవనం న్యూ హౌసింగ్ బోర్డ్ ఆదిలాబాద్ లో ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికలలో సర్పంచులుగా, ఉప సర్పంచ్ లుగా, వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన మాల సామాజిక వర్గానికి చెందిన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భిక్ష వలన మనందరం వివిధ పదవులను, వివిధ ఉద్యోగాలను పొందడం జరుగుతుంది. సర్పంచులుగా, ఉప సర్పంచ్ లుగా గెలుపొందిన మీరందరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదవారికి ఎల్లవేళలా తోడుగా ఉండాలని కోరడం జరిగింది. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అందరిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూన రవి రాష్ట్ర నాయకులు, విశిష్ట అధితులుగా బేర దేవన్న , బత్తుల విశ్వంబర్ తాసిల్దార్ రిటైర్డ్ కంటే నర్సయ్య రిటైర్డ్ యం.ఈ.ఓ , సింగరి అశోక్ గౌర జిల్లా అధ్యక్షులు మేకల మల్లన్న , ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ సీనియర్ నాయకులు సూరం భగవాండ్లు ,మేదరి స్వామి , మెట్టు ప్రహ్లాద్ , అసోసియేట్ అధ్యక్షులు మొట్టె కిరణ్ ,పాశం రాఘవేంద్ర రాళ్ళబండి శంకర్ , జిల్లా కోశాధికారి గంపల ప్రభాకర్ , జిల్లా ఉపాధ్యక్షుడు ముల్కల రాజేశ్వర్ జిల్లా మహిళా ఉపాధ్యక్షులు మర్రి విజయ, లక్ష్మీ,సుకన్య జిల్లా నాయకులు ముచ్చ రఘు ,చిలుక పొచ్చన్న మాదాసు అర్జున్ తొగరి ప్రకాష్, దాసరి బాబన్న, ప్రతిహార ప్రభాకర్ ,సంటి రవి దేవిదాస్ అయితే పొచ్చన్న బోండ్ల వెంకటస్వామి, రమేష్ మరియు మాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మావల పోలీసులచే అసైన్డ్ భూముల అక్రమ విక్రయానికి పాల్పడిన డాక్యుమెంట్ రైటర్ అరెస్ట్, రిమాండ్

## నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బాధితులను మోసం చేసిన డాక్యుమెంటరీ. మావల ఎస్ఐ రాజశేఖర్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల పోలీస్ స్టేషన్ పరిధిలో అసైన్డ్ ప్రభుత్వ భూములను నకిలీ పత్రాలతో విక్రయించి మోసం చేసిన డాక్యుమెంట్ రైటర్‌ను మావల పోలీస్ సిబ్బంది అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన గాంటా చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మావల ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

ఘటన వివరాలు:

ఫిర్యాదిదారు గాంటా చంద్రశేఖర్ భార్య గాంటా విజయ (Late) 2023 జూలైలో భట్టిసావర్గావ్ గ్రామ పరిధిలోని సర్వే నెం.14/16 లో గల ప్లాట్ నెం.19 ను రూ.1,74,000/-లకు కొనుగోలు చేశారు. ఈ లావాదేవీని నిందితుడు

ఎర్లా రాజు ( 40 ) డాక్యుమెంట్ రైటర్, నిర్వహించి డాక్ నెం.6708/2023 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాడు.

తర్వాత భర్త తన భార్య పేరుమీద ఉన్న ఆస్తిని తన పేరుకు మార్చుకునేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా, ఆ భూమి SC కార్పొరేషన్ అసైన్డ్ భూమి అని, తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (బదిలీ నిషేధ) చట్టం, 1977 ప్రకారం విక్రయం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. అప్పుడే మోసం జరిగినట్లు ఫిర్యాదిదారికి తెలిసింది.

పోలీస్ దర్యాప్తు:

దర్యాప్తులో, నిందితుడు డాక్యుమెంట్ రైటర్‌గా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూమి అసైన్డ్ భూమి అనే విషయాన్ని దాచిపెట్టి మోసం చేసినట్లు వెల్లడైంది. 2017లో ఇదే అసైన్డ్ భూమిలో 1.00 ఎకరాన్ని రెగు సత్యమ్మ పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించి, అనంతరం ప్లాట్లుగా విభజించి విక్రయాలకు సహకరించినట్లు తేలింది. ఫిర్యాదిదారు డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినప్పుడు, నిందితుడు ప్రాణహానీ బెదిరింపులకు పాల్పడ్డాడు.

అరెస్ట్ / స్వాధీనం:

డిసెంబర్ 24, 2025న ఆదిలాబాద్ రిక్షా కాలనీ ప్రాంతంలో నిందితుడు ఎర్లా రాజును పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి

నకిలీ అమ్మకపు పత్రాల జిరాక్స్ కాపీలు (డాక్ నెం.1825/2017)

నకిలీ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పత్రాలు (డాక్ నెం.6364/2025)

స్వాధీనం చేసుకున్నారు.



చట్టపరమైన చర్య:

ఈ కేసులో Cr. No.685/2025IPC సెక్షన్లు 420, 467, 468, 471 ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై గతంలో ట్రాఫిక్, వరకట్న సంబంధిత కేసులు ఉన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

ప్రజలకు సూచన:

జిల్లా ఎస్పీ, ఆదిలాబాద్ ప్రజలకు తెలియజేస్తూ, భూమి కొనుగోలు ముందు తప్పనిసరిగా తహసీల్దార్ కార్యాలయం ద్వారా పహాని, అసైన్డ్ స్టేటస్ పరిశీలించుకోవాలని, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కటకటాల్లోకి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన మరో ఇద్దరు వ్యక్తులు.

**రెడ్ క్రాస్ సొసైటీకి అందజేసిన స్థలం కబ్జా కి యత్నించిన నిందితులు.**

**ఫోర్సరి పత్రాలతో కబ్జా, అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటి నెంబర్ సైతం తీసుకున్న నిందితులు.**

**ముగ్గురి పై టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్ తరలింపు.**

**ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

నిందితులు

1, గడుగు గంగన్న, పొన్నారి.

2, వసీం కోకర్, బొక్కలగుడ.

3, శ్రీనివాస్ (ఇదివరకే అరెస్ట్)

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన మరో ఇద్దరిని బుధవారం అరెస్టు చేసినట్లు టూటౌన్ ఇన్స్పెక్టర్ కే.నాగరాజు తెలిపారు. పాత హౌజింగ్ బోర్డు కాలనీ సమీపంలో 2015లో జిల్లా పాలనాధికారి 2,400 చదరపు అడుగుల స్థలాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అప్పగించారు. ఈ స్థలానికి సంబంధించి పొన్నారికి చెందిన గడుగు గంగన్న ఫోర్జరీ పత్రాలను 2019లో సృష్టించాడన్నారు. అనంతరం ఆ స్థలాన్ని పట్టణంలోని బొక్కలగూడకు చెందిన వసీం కోకర్ కు 2022లో రిజిస్ట్రేషన్ చేసి, మున్సిపల్ అధికారులను తప్పు తోవ పట్టించి ఇంటి నెంబరు సైతం పొందాడన్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులు సెప్టెంబర్ 15న ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశామన్నారు. ప్రధాన నిందితులకు సహాకరించిన రిక్షాకాలనీకి చెందిన కస్తూరి శ్రీనివాస్ ను ఇది వరకే అరెస్టు చేశామన్నారు. మరో ప్రధాన నిందితులు గడుగు గంగన్న, వసీం కోకర్ను బుధవారం అరెస్టు చేశామన్నారు. ప్రభుత్వ స్థలాలు ఎవరు కబ్జాకు యత్నించినా కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు.



గడుగు గంగన్న,



వసీం కోకర్,

# గోదూరులో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

## సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులను సన్మానించిన గ్రామ ప్రజలు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 24 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో ఈరోజు నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు గోదూరు శివారులోని శివాలయ ఆలయం నుండి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామ ప్రజలు ఊరేగింపుగా ఘనంగా డప్పు వాయిద్యాలతో కోలాట ప్రదర్శనతో ఊరేగింపుగా వచ్చి గ్రామపంచాయతీ వద్ద నూతన పాలక వర్గాన్ని సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరినీ ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన నాలుగవ వార్డు సభ్యులకు అలాగే నన్ను ఉపసర్పంచిగా ఎన్నుకున్న వార్డు సభ్యులందరికీ గ్రామ ప్రజలందరికీ కూడా నేను రుణపడి ఉన్నానని ఈ జన్మకు ఇది సరిపోతుంది మీకు సేవ చేసే భాగ్యం నాకు కలిగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గ్రామ అభివృద్ధికై నా శాయశక్తుల కృషి చేస్తానని చివరగా ఒక మాట ఎలక్షన్లు ఐదు సంవత్సరాలకు వస్తాయి. పోతుంటాయి ఎలక్షన్ లో మాత్రమే పోటీ, ఎలక్షన్ తరువాత మనమందరం కూడా అన్నదమ్ముల వలె గ్రామ అభివృద్ధికై పాటుపడాలి అని తెలిపారు. అనంతరం గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచ్ బండి రాజేష్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచిన, గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని ప్రతి కుటుంబ%శీ% నుండి నాకు ఓట్లు వేశారు ఇంతబారి మెజారిటీతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అలాగే గ్రామంలో ప్రతి సమస్యను మీ అందరితో కలిసి రాజకీయ లకు అతీతంగా కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా అందరిని సమాన భావనతో చూస్తూ గ్రామ అభివృద్ధికై ముందుకు వెళ్తానని దానికి మీ అందరి ఆదరాభిమానాలు సహకారం కావాలని కోరారు మన గ్రామంలో గ్రామ అభివృద్ధికై



అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి చేస్తానని నా గెలుపు కొరకు కృషిచేసిన శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజ్యలక్ష్మి, సునీత ,ప్రమీల, వసంత ,రాజు, అనూష స్వప్న, అసద్ , రాజ గంగారం,పురుషోత్తం, రాజు పంచాయతీ కార్యదర్శి హర్షద్,కరోబార్, దేవేందర్ అంగన్వాడి కార్యకర్తలు, డాక్టర్ సౌమ్య ,ఏఎన్ఎం పద్మ,ఆశా కార్యకర్తలు మహిళలు యువకులు పెద్దలు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

# దస్తూరాబాద్ గ్రామ సర్పంచ్ వరేపల్లి గోపాల్ ప్రమాణస్వీకారం లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ దస్తూరాబాద్: దస్తూరాబాద్ గ్రామ సర్పంచ్ వరేపల్లి గోపాల్, ఉప సర్పంచ్ మల్లవ్వ, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారితో ప్రమాణ స్వీకారం చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తన ద్రుష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని పాలకవర్గంకు హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ముఖ్య అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# చరిత్రఆత్మక గ్రామంలో ఘనమైన విజయం సాధించిన బిఆర్ఎస్ : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తలమడగు మండలంలోని బరంపూర్ గ్రామ పంచాయతీ గత 69 సంవత్సరాల నుంచి మొదటి సారి జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా బలపరిచిన మెస్రం దేవరావు గారు ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి ఘన విజయం సాధించారు అదేవిధంగా గ్రామంలో 10 వార్డులకు ఎన్నిక జరగగా 10/10 కూడా BRS పార్టీ అభ్యర్థులు బారీ మెజారిటీ తో విజయం సాధించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బరంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మెస్రం దేవురావు కి ఉప సర్పంచ్ మెరుగు రంజిత్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితో పాటు గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు ఉన్నారు..!!

# డీటీసీ కిషన్ నాయక్ ను అరెస్ట్ చేసిన ఏసీబీ..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో మహబూబ్‌నగర్ రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని ఆర్‌ఆర్‌నగర్‌లోగల ఆయన నివాసంతోపాటు దాదాపు 12 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారులు భారీగా ఆస్తులను గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో ఆ ఆస్తుల విలువ దాదాపు రూ.36 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు. పెట్రోల్ బంక్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హొటళ్లు, స్థిర, చరాస్తులతో పాటు, బ్యాంకు లాకర్లలో కిలోన్నర బంగారం గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. కిషన్ నాయక్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



## సోషల్ మీడియాలో మరింత రాణించాలి

## మజర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యక్తిగత పిఆర్వో మజర్ జన్మదిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారికి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మజర్ ఎమ్మెల్యే ఆశీర్వదాం తీసుకున్నారు. అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తరపున సోషల్ మీడియాలో మజర్ పాత్ర కీలకమైందని, ఎన్నో ఏండ్ల నుంచి పార్టీ బలోపేతం కోసం కష్టపడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో అత్యంత చురుకుగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రాణిస్తున్న మజర్ కు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు.



మజర్ ను జన్మదినం సందర్భంగా సన్మానిస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 24: పట్టణంలోని మనోహర్ గార్డెన్ లో మంగళవారం రాత్రి ముందస్తు కిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రహో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలు అధికారికంగా నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను ఆర్మూర్ నుండి వచ్చిన ముఖ్య ప్రసంగికుడు పాస్టర్ రమేష్ జాన్ తో కలిసి పాస్టర్ లు కట్ చేశారు ఈ సందర్భంగా మత బోధకుడు మాట్లాడుతూ.ఏసు క్రీస్తు సమస్త మానవాళి కోసం బెత్లెహేము గ్రామంలో జన్మించాడని ఆయన ప్రేమ,కరుణ ప్రజలకు పంచి చెడును విడచి సన్మార్గం లో నడవాలని బోధించాడని ఆయన బోధనలు అందరూ ఆచరించాలని సూచించారు.ఏసు ప్రభువు ఆశీర్వాదాలు అందిరిపై ఉండాలని ఆకాంక్షించారు. చిన్నారులు క్రిస్మస్ గీతాలు,నృత్యాలతో సందడి చేశారు.అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందులో క్రైస్తవులు పాల్గొన్నారు. ఈహో కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి షాకీర్ సిద్ధికి,కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అవేజ్, క్రిస్టియన్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు సామ్యూల్ నాయక్,ప్రధాన కార్యదర్శి బొద్దూరి సతీష్ కుమార్,దయ నంద్, గసికంటి సామ్యూల్, ప్రభాకర్, ఏలీయా మెంగు,జోసఫ్, గిద్యోన్, యోహాను,ప్రేమానందం, క్రైస్తవులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది.

## మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 24: క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలని,హొయేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పవని ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.పట్టణంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు.మైనార్టీల సంక్షేమం కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు సామ్యూల్ నాయక్, ప్రధాన కార్యదర్శి బొద్దూరి సతీష్ కుమార్,దయ నంద్, గసికంటి సామ్యూల్, ప్రభాకర్,ఏలీయా వెంగు,జోసఫ్,గిద్యోన్, యోహాను,ప్రేమానందం, క్రైస్తవులు పాల్గొన్నారు.


# ఆర్మీ సుబేదార్ కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సుబేదార్ దారట్ల ఉత్తం రావ్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు



# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే



అడ్డ గూడూరు :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డ గూడూరు మండల పరిధిలోని ధర్మారం, చిర్రగూడూర్ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు మేకల మేరీ ఆనంద్, చిత్తలూరి సోమనారాయణ ల ప్రమా స్వీకారానికి ఎమ్మెల్యే ఆయన హాజరై సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లను శాలువతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాలను అన్ని రంగాలలో ముందు ఉంచాలని అన్నారు. అదేవిధంగా అడ్డగూడూరు మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు సోమవారం ఆయా గ్రామా పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన వారిని ప్రమాణ స్వీకారం చేయించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాలతో పండుగలు జరుపుకోవాలి




మిర్యాలగూడ : అమృత్ తెలంగాణ: పండుగలు సంతోషంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు విందు కార్యక్రమం స్థానిక ఏఆర్పి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలకు మరొకరు గౌరవిస్తూ సంతోషంగా పండుగలు జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని చెప్పారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారం తోపాటు వారి అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అనంతరం క్రిస్మస్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సమయం 11:38 నిమషాలుకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవితేజ హెూటల్ సమీపంలో కలదు కావున బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు అందరు హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు మీ ఆడే గజేందర్‌బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్లై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప-2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తాననని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

# 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్ట్‌లలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ - నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు




# మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com